నేడు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాక

నవతెలంగాణ - మహమ్మదాబాద్



రైతులకు2లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తయిన సందర్భంగా శనివారం నంచర్లగేట్ పల్లవి ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి గండీడ్ మండల వ్యవసాయ సహకార సంఘం ద్వారా కొత్తగా లోన్లు తీసుకుంటున్న రైతులతో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమావేశానికి హాజరౌతున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు చెక్కులు పంపిణీ, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమాన్ని ఉమ్మడి గండీడ్ మండల రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.ఎం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

శనివారం | ఆగస్టు 17. 2024 | www.navatelangana.com

జడ్చర్లలో వర్షం.. కాలనీలు అతలాకుతలం

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో కురిసిన భారీ వర్షానికి కాలనీలు ,రోడ్డులు జలమయ్యాయి.ప్రయాణికులు వాహన దారులు చాల ఇబ్బంది పడ్డారు. పట్టణంలోని3,వవార్డులో రాజీవ నగర్ కాలనీ మొత్తం నీటితో నిండి పోయింది.ఇండ్ల లో కి వర్షపు నీరు చేరింది.మున్సిపల్ అధికారులు మరియు నాయకులు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



ఫోటో 8

24, 25 తేదీల్లో వీఐపీ చాలెంజర్స్ కరాటే చాంపియన్ షిప్

- బ్రోచర్లను ఆవిష్కరించిన కరాటే మాస్టర్లు



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీల్లో జడ్చర్ల పట్టణంలో 19వ నేషనల్ లెవల్ ఇన్విటేషన్ కరాటే (వీఐపీ చాలెంజర్స్) చాంపియన్ షిప్ నిర్వహిస్తున్నట్లు టోర్నీ చీఫ్ ఆర్గనైజర్ అశ్వాక్ తెలిపారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో చాంపియన్ షిప్ కు సంబంధిఒచిన బ్రోచర్లను వీఐపీ అకాడమీ అధ్యక్షులు ధ్రువ బాద్మి, జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ జి.కృష్ణయ్య, టోర్నమెంట్ డైరెక్టర్ ఇలియాజ్ బిన్ సిద్దిఖ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశ్వాక్ మాట్లాడుతూ రెండు రోజులపాటు టోర్నమెంట్ ఉంటుందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.టోర్నమెంట్‌లో ఓవరాల్ చాంపియన్ షిప్, గ్రాండ్ చాంపియన్‌షిప్ ట్రోఫీలు,బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు శివకుమార్, రాజు,జాకీర్, గౌస్, శ్రీధర్, నవీన్, సత్య నారాయణ, లక్ష్మణ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ వైఖరి నశించాలి

- ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ



నవతెలంగాణ- జడ్చర్ల

కార్మికుల పట్ల వివక్ష చూపిస్తున్న జడ్చర్ల కమిషనర్ వైఖరి నశించాలని ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ అన్నారు. జడ్చర్ల మున్సిపల్ పట్టణ కమిటీ జడ్చర్ల మున్సిపల్ కార్మికుల దశల వారి పోరాటాలు చేస్తున్న క్రమంలో బుధవారం జడ్చర్ల కమిష నర్‌ను కార్మికులు చేస్తున్న పోరాటాలపై మాట్లాడడానికి మహబూబ్ నగర్ జిల్లా సీఐటీయూ నాయకులు జడ్చర్లకు వచ్చిన సందర్భంలో కమిషనర్ అందుబాటులో లేకపోవడం వలన ఫోన్లో అతన్ని సంప్రదిం చగా యూని యన్ నాయకులు ఎవరూ చర్చలకు రావద్దని కేవలం కార్మికుల తోటి మాత్రమే మేము చర్చలు జరుపుతామని అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిన ందుకు జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్‌కి కమిషనర్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన కలెక్టర్‌వెంటనే.సీఈవోని ఎంక్వయిరీ కి పంపిస్తామని హామీ ఇచ్చారు. వలన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకుల సూచన మేరకు శుక్రవారం స్థానిక శానిటేషన్ మున్సిపల్ కార్మికులు విధులను కొనసాగించుటకు నిర్ణయించుకోవాలి.విధులు నిర్వహించిన 11గంటల బాదేపల్లి లో కార్మికులు తమ నిరసన చేశారు. భవిష్యత్తు కార్య చరణ త్వరలో ప్రకటిస్తామన్నారు.కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు, మహేష్, ఉపాధ్యక్షుడు కేశవులు, నర్సింలు, గిద్దాశంకర్ ,దేపల్లి రాజు ,జిల్లా అధ్యక్షుడు ఆకులవెంకటేష్, భారతి,స్వరూపయాదమ్మ,లక్ష్మమ్మ,సాగర్ రమేషు, వెంకటమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీ మరియు కొర్ర తండా పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ నేడు 78వ స్వతంత్ర దినోత్సవను పూరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో కొర్ర తండా మరియు రాఘవాపూర్ మాజీ ప్రజా ప్రతి నిధులు యువసేన నాయకులు పాల్గొన్నారు.కొర్ర తండా గ్రామ పంచాయతీలో ప్రాథమికోన్నత పాఠశాలలో 78వ స్వతంత్ర దినోత్సవమును పూరించుకుని జాతీయ పతాకాన్ని వేసిన స్కూల్ మాస్టర్ శివ కుమార్ అనంతరం గ్రామ ప్రజలకు విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.రాఘవాపూర్ ప్రాథమిక పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవను పూరించుకొని జాతీయ పతాకాన్ని ఎగరవేసిన మాధవి మేడం అనంతరం గ్రామ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ యువ నాయకుడు మహేందర్ గౌడ్ జన్మదినం ఆగస్టు 15 కావడంతో జన్మదిన సందర్భంగా అదే రోజు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారి సేవ స్ఫూర్తితో తన వంతు సమాజంలో సేవ కార్యక్రమంలో భాగంగా పుస్తకాలు పంపిణీ చేశారు.కార్యక్రమాలు గ్రామ పెద్దలు, యువనాయకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నేడు నిరసన

- డాక్టర్ చెన్నయ్య, ఐఎంఎ ప్రసిడెంట్ తెలంగాణ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన సమూహిక అత్యాచారం, దాడి చేసి హత్య చేయడం సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ నిరసన తెలియ చేసిన డాక్టర్లపై దాడి చేయడాన్ని ఖండిస్తూ... శనివారం కోవ్వోత్తు లతో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఐఎంఎ ప్రసిడెంట్ డాక్టర్ చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కరోన వంటి విపత్తు నుంచి భారత్‌ను ఆరోగ్య దేశంగా తీర్చి దిద్దిన డాక్టర్లను అబద్రతా భావానికి గురి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రాణాలకు లెక్క చేయక వైద్యం అందించే వారిపట్ల సమాజం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. మానవ లోకం ఆరోగ్యంగా ఉండాలని ఆహర్నిశలు కృషి చేస్తున్న వైద్యులకు అండదండగా నిలువాల్సిన అవసరం ఉందని అయన పిలుపు నిచ్చారు. ఈ నిరసన ర్యాలీలో వైద్య వృత్తిలో పని చేసేవారు. అనుబంధ రంగాలకు చెందిన వారు, ఘటనను ఖండించే ప్రతి ఒకరు సంఘీబావం చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు.

రైతుకు ఊరట

- మూడో సారి రుణమాఫీతో ఊపిరి పీల్చుకున్న రైతులు
- రుణమాఫీ కాని రైతుల ఆందోళన
- సమస్యపై దాటవేస్తున్న వ్యవసాయ బ్యాంకు అధికారులు
- చిన్న కారణాలతో వర్తించిని మాఫీ
- అర్హత కల్గిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలి
- కాలయాపన వద్దంటున్న ప్రజాసంఘాలు

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో రైతులకు భారీ ఊరట లభించింది. మూడు దశల్లో రుణమాఫి చేసినా కొంతమంది రైతులకు రూణమాఫీ వర్తించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్లు,వ్యవసాయ అధికారులు రుణవమాఫీపై నోరు మెదపడం లేదు. దాట వేత దోరణి ప్రదర్శిస్తున్నారు. స్థానికంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను సైతం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వదలేయడం సరికాదని రైతు సంఘాలు, తెలిపారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో మూడు దశలుగా రుణమాఫి చేశారు. వాణిజ్య వ్యాపార, సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తూ 15 ఆగస్టు సందర్భంగా చేసిన ప్రకటన పట్ల రైతులు, పలు పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే సమయంలో మూడు దశలలో అర్హత ఉండి రుణమాఫి కాని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రైతు సంఘాలు నాయకులు తెలిపిన లెక్కల ప్రకారం ఇంకా ఉమ్మడి జిల్లాలో 25 వేల మందికి రుణమాఫి కావాల్సింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 1,23,102 మంది రైతులకు 735.82 కోట్ల రుణాలు మాఫి కావాల్సింది. ఇప్పటి వరకూ వచ్చిన వివరాల ప్రకారం ఇంకా 2500 మందికి రుణమాఫి కావాల్సింది. గద్వాలలో 95,199 మంది రైతులకు 367.62



కోట్లు రుణమాఫి కావాల్సింది.ఇంకా 1800 మందికి మాఫి కావాల్సి ఉంది. నారాయణపేట జిల్లాలో 94,359 మంది రైతులకు 857.62 కోట్లు రుణాలు తీసుకున్నారు. ఇంకా 1200 కోట్లు రుణమాఫి కావాల్సి ఉంది. నాగర్‌కర్నూల్‌లో 1,47,500 మంది రైతులకు 935.40 కోట్ల రుణాలు తీసుకున్నారు. ఇంకా 2600 మంది రైతులకు రుణమాఫి కావాల్సింది. వనపర్తి జిల్లాలో 88,948 మంది రైతులకు 340.20 కోట్లు మాఫి కావాలి. ఇంకా 1900 మంది రైతులకు మాఫి కావాల్సింది.ఉమ్మడి జిల్లాలో మొత్తం రైతులు 5,23,323 మందికి 2866.50 కోట్లు మాఫి కావాలి. సాంకేతిక కారణాల పేరుతో అనేక మంది చిన్న సన్న కారు, రైతులకు మాఫి రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

అంతేకాక గ్రామాల విషయానికి వస్తే బ్యాంకు ఖాతా బుక్కులో ఒక పేరు ఆధార్ కార్డులో చిన్న మార్పు ఉంటే రుణమాఫి నిలిపేశారు. ముఖ్యంగా రేషన్ కార్డు లేకున్నా... ఒకే ఇంటిలో రెండు లక్షల రుణం తీసుకున్న వారు ఇద్దరికంటే అధికంగా ఉన్నా... చిరుద్యోగులైనా మాఫి వర్తించలేదు. జిల్లా కేంద్రంలో రుణమాఫి సమస్యలపై ఒక కౌంటర్ ఏర్పాటు చేసినా.. అక్కడ సమస్య పరిష్కారం కావడం లేదని రైతులు తెలిపారు. కేవలం పేరు రాసుకుంటున్నారు తప్ప.. వస్తదో రాదో చెప్పడం కష్టంగా ఉంది. వ్యవసాయ అధికారులు దగ్గరకు వెళితే మా చేతుల్లో ఏమీ లేదంటున్నారు. బ్యాంకు దగ్గరికి వెళితే మాకు పేర్లు వచ్చిన వారికే మాఫి ఇస్తామని చెబుతున్నారు. మిగతా రైతులు మాఫీ కాని వారు ఎవరి దగ్గరికి పోతే సమస్య పరిష్కారం అవుతుందో చేప్పరాని పరిస్థితి. మూడో సారి రుణమాఫి ప్రకటన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని చిన్న, సన్న కారు రైతులకు రుణమాఫి వర్తించేలా చర్యలు తీసుకుంటారని ఆశతో రైతులు ఉన్నారు.

అర్హత కల్గిన ప్రతి రైతుకు రుణమాఫి వర్తింప చేయాలి



తెలంగాణ రాష్ట్రంలో మూడో సారి చేసిన రుణమాఫిని స్వాగతిస్తున్నాం. ఇదే సమయంలో వేలాది మంది సన్న, చిన్న కారు, పేద రైతులకు మాఫి వర్తించలేదు. సాంకేతిక కారణాలు ఏవైనా ప్రభుత్వమే పరిష్కారం చూపాలి. ఆధార్‌కార్డులో పేరులో తేడా, రేషన్ కార్డు వంటి కారణాలు చూపి రుణమాఫి చేయ లేదు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పారదర్శకంగా ఆలోచించి అర్హత కల్గిన ప్రతి రైతుకు రుణమాఫి వర్తించేలా చూడాలి

కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్‌నగర్

ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్ల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

- ఎస్సీ,ఎస్టీలలో క్రిమిలేయర్ రాజ్యాంగ విరుద్ధం
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సిద్ధిస్తుందని,ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు.శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోకేవీపీఎస్ ఆధ్వర్యంలో నాటి స్వాతంత్ర్యం నేటి సామాజిక న్యాయం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎం బాలరాజు అధ్యక్షత వహిం చగా ప్రదానవక్తగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకి అమ్మేసిందన్నారు రోజు రోజుకీ ప్రైవేట్‌రంగం పెరుగుతుందన్నారు. ప్రైవేట్ రంగం పెరుగుదల వల్ల సామాజిక న్యాయం సమాధి చేయబడుతుందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టా లన్నారు దళిత గిరిజన బలహీన వర్గాల పట్ల బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బిల్లు పెట్టాలన్నారు కులగణన చేపట్టాలన్నారు బీజేపీ కులగణనకు అగ్రకుల ఆదిపత్యంతో అడ్డుకుం టుం దన్నారు. దేశవ్యాప్తంగా దళితులు 20 శాతం ఉండగా కేంద్రబడ్జెట్‌లో మాత్రం 11శాతం నిధులు కేటాయించి అందులో కేవలం 3.2 శాతం మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు రాజ్యసభ లో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులలో ఎందుకు రిజర్వేషన్లు అమలు చేయట్లేదని ప్రశ్నిం చారు. ఎస్సీ వర్గీకరణ సందర్భంగా ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ పెట్టాలని ఆ సందర్భంగా వాదిం చడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దళితులలో ఒకరో ఇద్దరో సంపన్న వర్గం పెరిగితే వారి రిజర్వేషన్లు రద్దు చేయాలంటూ చర్చించడం సరికాదన్నారు. రాష్ట్రంలో దళితులపై పోలీ సుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయని లాకప డెత్ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని చెప్పారు. పోలీసు శాఖను ప్రక్షాళన చేయ లన్నారు. ఎస్సీ,ఎస్టీ ఎట్రా సిటీ చట్టాన్ని చిత్తశుద్ధితో పకడ్బం దీగా అమలు చేయలన్నారు.సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్య దర్శి ఎం.కురుమయ్య,రాష్ట్రకమిటీ సభ్యులు మల్లెల మాణిక్యం రాజు,మండలఅధ్యక్షులుప్రసాద్, నాయ కులు ఖాసీం,నర్సిహ్మా ప్రశాంత్, శ్రీకాంత్ రమేష్, మల్లికార్జున్‌ప్రకాశ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

మతోన్మాదుల చెర నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

77 ఏళ్ల తర్వాత కూడా ఆ స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు ప్రజలకు అందలేదని కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు పాలకవర్గాలు ఎర్రతివాచి పరిచి అట్టడుగు ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని, స్వాతంత్ర ఫలాల సంరక్షణ కోసం దేశంలో ధర్మ యుద్ధం చేయటానికి యువతరం నడుంబిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 78 ఏళ్ల స్వాతంత్రం రాజ్యాంగ ఎదుర్కొంటున్న సవాళ్లుఅనే అంశంపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యంరాజు అధ్యక్షత వహించగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ ఆకలి సూచికలో 111వ స్థానానికి చేరిందన్నారు.40 కోట్ల నిరుద్యోగ సైన్యం పెరిగిందని,46కోట్ల మంది ప్రజలు దారిద్ర రేఖకు దిగువన నివసిస్తున్నారని చెప్పారు. మరోవైపు 169 మంది శతకోటీశ్వరులు ఎదిగి ఆధాని ప్రపంచంలో నెంబర్ 2 కుబేరుడుగా అయ్యాడని చెప్పారు.40 శాతం మంది ప్రజల ఆస్తి ఒక శాతం చేతుల్లో మగ్గుతుందని ఈ ఆర్థిక అంతరాలు పెరుగుతున్న తీరు దేశాన్ని మరింత దిగజార్చే వైపు నడిపిస్తుందన్నారు. సామాజికంగా కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుందన్నారు దళితులపై దాడులు దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలు మైనారిటీలపై 300 రెట్లు పెరిగాయన్నారు . దళితుల హత్యల్లో బిజెపి పాలిత యూపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు మహిళలపై గ్యాంగ్‌రేప్‌లో మధ్యప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.సామాజిక ఆర్థిక అంతరాలను తొలగించకపోతే దేశంలో మరో స్వాతంత్ర్య పోరాటానికి యువతరం నడుం బిగించాలన్నారు మతోన్మాదుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. రాజ్యాంగ మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం ఫెడరలిజం లౌకికతత్వం సామాజిక న్యాయాలను బీజేపీ వాటి పునాదుల నుంచి పెకిలిస్తుందన్నారు. బంగ్లాదేశ్ లో జరుగుతున్న పరిణామాలను పరిశీలించినప్పుడు మెజారిటీ మతోన్మాద అధిపత్యం ఎక్కడ ఉంటే అక్కడ మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. మతసామరస్యం లౌకిక విలువల పరిరక్షణ కోసం భారతదేశ సమైక్యత సమగ్రతల కోసం యువతరం మతోన్మాదుల దుష్ప్రభావాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఆది విష్ణు, సంకర రాములు, హాస్టల్ విద్యార్థులు క్రాంతి, కురుమూర్తి, ప్రవీణ్ పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల చేయూత

- దాతల సహకారంతో పొన్నకల్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి

నవతెలంగాణ -మహబూబ్ నగర్

పొన్నకల్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల చేయుత ఇస్తూ, దాతలచే విద్యార్థులకు బూట్లు, సాక్సులు, కుర్చీలు,మైక్, బ్యాండ్ సెట్ అందించి, సీసీ పాఠశాలలో కెమెరా ఏర్పాటు చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేష్ తెలిపారు.శుక్రవారం పొన్నకల్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు ముందుకొచ్చి చేయుతనందిస్తున్నారు. సొంత లాభం కొంతమానుకు- పొరుగు వాడికి తోడుపడవోయ్‌అన్న గురజాడ స్ఫూర్తితో ప్రాథమిక పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు 30 వేల రూపా యలతో గ్రామపెద్దలు దోనూరు రంజిత్ రెడ్డి బూట్లు సాక్షులు అందించినట్లు వారు తెలిపారు. దోనూరు హేమవర్ధన్ రెడ్డి పాఠశాలకు పది కుర్చీలను, ధోనూరు లింగారెడ్డి పాఠశాల ఆవరణ లో సీసీ కెమెరా ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. గణేష్ నాయి బ్రాహ్మణ బ్యాండ్ సెట్ ను, సాయికృష్ణ మైక్ సెట్ ను పాఠశాలకు అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు దాతలు దోనూర్ రంజిత్ రెడ్డి, హేమవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడిని అభివృద్ధి చేసుకొనుటకు తమ వంతు సహకారం ఉంటుందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మరి కొంతమంది గ్రామ యువకులు ముందుకు వచ్చి మేము కూడా భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం తమ శక్తి మేరకు కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల లిప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలకు సౌకర్యాల కల్పన కోసం సహృదయంతో కోరిన తక్షణమే స్పందించి సహాయం చేయడం హర్షనీయమని అభినం దించారు.వీరిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామంలోని యువత,మహిళా సంఘాలు, దాతలు పాఠశాల అభివృద్ధికి తమ దాతృత్వాన్ని ప్రదర్శించాలని కోరారు. అనం తరం పాఠశాలఉపాధ్యాయ బృందం చే దోనూర్ రంజిత్ రెడ్డి,దోనూర్ హేమ వర్ధన్‌రెడ్డి,గణేష్, సాయికృష్ణ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హెచ్‌ఎమ్ వెంకటేష్,డి.జనార్ధన్, రవినాయక్,స్వాతి అంగన్వాడి టీచర్లు సరిత, ఆఫ్రీన్ గ్రామస్తుల పాల్గొన్నారు.



నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-గండీడ్



కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా రైతు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టు కున్నందుకు ఉమ్మడి గండీడ్ మండల రైతులతో నేడు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి సమావేశంలో పాల్గొన నున్నారు. సమావేశం నంచర్ల గేట్ పల్లవి ఆడిటోరియంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మండల కళ్యాణ లక్ష్మిషాదీ, ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రుణాలు మాఫీ అయినా రైతులకు కొత్త లోన్లు మంజూరు చెక్కులు అందజేయనున్నారు. కార్యక్రమానికి ఉమ్మడి గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని టంకర గ్రామానికి చెందిన కే భాస్కర్ భార్య కె పార్వతమ్మ అపస్మారక స్థితిలోకి పోయింది గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేశారు. స్పందించిన 108 సిబ్బంది టెక్నీషియం మహబూబ్ పాషా పైలట్ అంజయ్య అక్కడికి చేరుకొని అంబులెన్స్ తీసుకొని మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలో సీపీఆర్ చేశారు. ప్రస్తుతం ఆమె క్షేమంగా ఉంది. సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందికి గ్రామస్తులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బంగ్లాలో హిందూ మైనారిటీల రక్షణకు యుఎన్‌ఓ జోక్యం చేసుకోవాలి : హనీఫ్ అహ్మద్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

బంగ్లాదేశ్ లోని హిందూ మైనారిటీల రక్షణకు తక్షణమే యు ఎన్ ఓ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ సామాజికవేత్త హనీఫ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.వారికి సంపూర్ణ రక్షణ, మత సంస్థలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మైనారిటీల పాటు పరిస్థితి బంగ్లాదేశ్ సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలలో ఆందోళనకరంగా ఉందన్నారు.ఈ క్లిష్టమైన సమయంలో మానవీయ శక్తులు స్పందించి బాధితులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు భారత్ తన వంతు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా వివిధ దేశాల ఎంబసీలు చొరవ చూపాలని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

20 నుంచి సదరం క్యాంపు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలోని దివ్యాంగుల రెన్యూవల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొత్త సర్టిఫికెట్లు జారీ చేయుటకు ఈనెల 20వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయం సబ్ ఆర్డినేటర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపు ద్వారా శారీరక వికలాత్వం ఉన్నవాళ్లు రెన్యువల్,వినికిడి లోపం, వికలాంగులు,కంటిచూపు లోపం ఉన్నవారు ఈసదరం క్యాంపుకు ఉపయోగించుకోవాలని తెలిపారు.17వతేదీ మధ్యాహ్నం 1:00 వరకు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఈ క్యాంపుకు హాజరయ్యే వాళ్ళు మీసేవ రసీదు,ఆధార్ కార్డు,ఇంతకుముందు ఏదైనా ఆస్పత్రిలో చూపించిన సర్టిఫికెట్లు ఉంటే వెంట తెచ్చుకోగలరని తెలిపారు.

వార్డులను చైర్మన్ పర్యటన

నవతెలంగాణ- మహబూబ్ నగర్

వార్డులలో ఉన్న సమస్యలను ప్రత్యేక్షంగా తెలుసుకునేందుకు శుక్రవారం మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పర్యటించారు. 21 వ వార్డు మజీద్ వార్డులో పర్యటిస్తూడెంగ్యూ సోకిన వారిని పరామర్శించి చుట్టుపక్క ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 47వ వార్డులో మల్లికార్జున స్వామి దేవాలయం దగ్గర డ్రైనేజీ, సీసీ రోడ్ల పనితీరు గురించి స్థానికులతో అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మునిసిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ అధికారులు ఉన్నారు.



ఆత్మకూరులో డ్రై డే ..

నవతెలంగాణ - ఆత్మకూరు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మూడో వార్డు నందు కాలువలు శుభ్రం చేయడం, నిలువ నీటిని ప్రాలదొలడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు , వార్డు కౌన్సిలర్ అశ్విని కుమార్, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



రిజర్వాయర్ కాల్వ పరిశీలన

వనపర్తి డెస్క్ : భూత్పూర్ రిజర్వాయర్ నుంచి అమరచింత చెరువు వరకు వచ్చే సాగునీటి కాలువను నీటపారుదల శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు.అమరచింత పెద్ద చెరువుకు భూత్పూర్ రిజర్వాయర్ నుంచి కాలువ నుంచి సాగునీటిని రైతులకు అందిస్తున్నారు. ఆ రిజర్వాయర్ కాల్వ పరిశీ లన ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి గురువారం పరిశీలించి నీటపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో తక్షణమే అధికారులు స్పందించి కాలువను పరిశీలించారు. అమరచింత పెద్ద చెరువును నీటిని నింపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఈ. సతీష్ కుమార్, ఏఈ మోహన్ కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రైతులు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

- పెబ్బేర్‌లో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ - పెబ్బేరు

మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్‌లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అవహేళనగా మాట్లాడి మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ నిరసన కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల ఉచిత బస్ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై చర్యలు తీసుకోని మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గంధం రాజశేఖర్,కౌన్సిలర్ అక్కమ్మ, భారత్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేధన్ గౌడ్, బుర్రమోని రాముల యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, షకీల్, దయాకర్ రెడ్డి, శివ సాయి, దాబా సత్తి, నరసింహ నాయుడు, మలపల్లి రామన్ గౌడ్ రాము, శివ, నరసింహ గౌడ్, వెంకటయ్య గౌడ్, సాయి గౌడ్, బాల గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని పింనెంచర్ల గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామంలో పునర్నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశం నాగరాజు గౌడ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు తులసిరాజు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, బంగారు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయలక్ష్మి, గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, శ్రీనివాసులు శెట్టి దంపతులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హుజూర్ రాములు, ఖాజన్న, మల్లేష్ గౌడ్, మచ్చేందర్ గౌడ్,కుర్వ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని జూరాల పవర్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు సూపరింటెండెంట్ , ఇంజనీర్ రామసుబ్బారెడ్డి (ఆపరేషన్ ,మెయింటెనెన్స్) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 24 గంటల్లో 3.694 మిలియన్ యూనిట్లు, ఆరు యూనిట్ల గాను మూడు యూనిట్లలో ఉత్పత్తి కొనసాగిస్తున్నట్లు 47 మెగా యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అయినట్లు వారు పేర్కొన్నారు.

వైద్య సహాయానికి విశేష స్పందన

- పరమళించిన మానవత్వం

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణానికి చెందిన నవనీత కుటుంబ సభ్యులు దైవదర్శనానికి యాదగిరిగుట్ట వెళ్లడం జరిగింది. గురువారం సాయంత్రం తిరిగి వచ్చే క్రమంలో శంషాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు దగ్గర రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా మిగతావారు గాయపడ్డారు. గాయపడిన వారిలో నవనీత కూతురు దీక్షిత శంషాబాద్ లోని సన్రైజర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న తలకు తీవ్రమైన గాయం కావడంతో వైద్యం కోసం చాలా ఖర్చుతో కూడుకున్నది. అందుకని వీరితో అంత సహాయం లేకపోవడంతో ఆత్మకూరు పట్టణానికి చెందిన గ్రూప్ నందు వాట్సప్ గ్రూపులలో కుటుంబ సభ్యులు సహాయం చేయమని అర్థించారు. ఇందుకు స్పందించిన పట్టణ వాసులు తెలిసిన వారు తమ వంతు సహాయంగా విశేష స్పందన లభించింది. అందులో ముఖ్యంగా ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రహమతుల్లా రూ.50,000, ఎస్.వీ.రామన్ పాఠశాల అధినేత శ్రీధర్ గౌడ్ రూ.30,000, శ్రీవాణి హై స్కూల్ యాజమాన్యం రూ.10,000, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు గౌడ్ రూ.10,000లు, ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ రూ.10,000, అలాగే పుర ప్రముఖులు తమకు తోచిన సహాయం గా రూ. 1,000 ,2,000 ఇ లా తమ వంతు సహాయంగా విశేషంగా అందజేశారు. అందుకు కుటుంబ సభ్యులు సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు గోవర్ధనగిరిలో గ్రామసభ

నవతెలంగాణ- వీపనగండ్ల

మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గ్రామసభను ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో 1-4 -2023, తేదీ నుంచి 31 - 3 - 2024 తేదీ వరకు జరిగిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలోని కూలీలు, ప్రజలు , యువజన సంఘాల నాయకులు , మాజీ ప్రతినిధులు హాజరై పాల్గొనాలని కోరారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని షిరిడీ సాయి ఆలయంలో, అయ్యప్ప స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రత మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రావణ శుద్ధ ద్వాదశి శ్రావణ రెండవ శుక్రవారం పురస్కరించుకొని ఆలయాలలో వరలక్ష్మి వ్రతాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పెబ్బేరు లోని షిరిడీ సాయి ఆలయంలో, అయ్యప్ప స్వామి ఆలయంలో షిరిడీసాయి సేవా సమితి, అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం రాత్రి కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షిరిడీ సాయి సేవా సమితి సభ్యులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఆకాంక్ష నెరవేరే దేన్నడో...!

- రెవెన్యూ డివిజన్ కోసం నిరీక్షణ
- పూర్వ వైభవం కోసం ప్రయత్నం



ఫైల్ ఫోటో



ఉమ్మడి పాలమూరు జిల్లాలో పూర్వ పేరుగాంచిన సంస్థానాలలో ఆత్మకూరు సంస్థానంలో ఒకటి . గతంలో తాలూకా కేంద్రంగా, నియోజకవర్గంగా ఉన్న అమరచింత పట్టణం రాను రాను తమ అస్తిత్వాన్ని కోల్పోతున్న సందర్భంగా పూర్వ వైభవం కోసం ఇక్కడి ప్రజలు సంఘటి తంగా ప్రయత్నం చేస్తూ రెవెన్యూ డివిజన్ కోసం నిరీక్షిస్తున్నారు.

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు సంస్థానం., ముక్కెర వంశ రాజులలో ఒకరు అయిన పెద్ద వెంకటరెడ్డి నిజాం రాజైన సికిందర్జా కు యుద్ధాలలో సహకరించినందుకు ప్రతిఫలంగా అమరచింత, వడ్డేమాన్ పరణాలు అనగా రాజ్యాలను పట్టా పొందాడు. ఇతని రాజధాని మొదటిగా తిపుడంపల్లి గా చేసుకొని తర్వాత అమర్ చింతకు మార్చుకున్నాడు కొంత కాలం తర్వాత తిరిగి ఆత్మకూరుకు మార్చడం జరిగింది. ఇతని కుమారుడు బాలకృష్ణారెడ్డి మనుమడు శోమ భుపాల్ రెడ్డి, ఇతని కుమారుడు రాజా సీతారామ గోపాల్ ఇతని కుమారుడు రామ భూపాల్ బల్వంత్ బహదూర్ పరిపాలించారు.ఇతని భార్య భాగ్య లక్ష్మమ్మ నిజాం పరిపాలన అనుమతితో 1948 సెప్టెంబర్ లో సంస్థానాన్ని హైదరాబాద్ రాష్ట్రంలో విలీనం చేశారు. ఈ ప్రాంతంలో ని అమర చింత నియోజకవర్గంగా 1972లో నియోజక వర్గంగా ఏర్పాటు చేయడం జరిగింది. పూర్వం ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో 150 ఓట్లు అమర చింత కు ఎక్కువగా ఉండడంతో అమర చింత ను నియోజకవర్గంగా చేయడం జరిగింది. దీనికి సోంభోపాల్ మొదటి ఎమ్మెల్యేగా అయ్యారు. అనంతరం 1978లో వీరారెడ్డి రెండుసార్లు, దయాకర్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది సేవలు చేసి చనిపోయారు.ఆత్మకూరు పట్టణం తాలూకా కేంద్రంగా ఉన్న కాలంలో నర్వ, చిన్నచింతకుంట, దేవరకద్ర, మండలాలతో తాలూకా కేంద్రంగా ఉన్న కాలంలో అనేక కార్యాలయాలు ఈ ప్రాంతంలో వెలిసినవి. ముఖ్యంగా జూనియర్ సివిల్ కోర్ట్, రిజిస్ట్రేషన్ సేవలు ఏర్పాటు చేశారు. తర్వాత 1983 జనవరి 9లో తాలూకాల స్థానంలో బ్లాక్లు లు, మండ లాలుగా ఏర్పాటు చేయడంతో కొంతవరకు ఆత్మకూరు ఆదరణ కోల్పోయింది ఆదరణ కోల్పోయింది. 1972 నుండి 2009 వరకు అమరచింత నియోజకవర్గంలో ఈ ప్రాంతానికి అనేకమంది ఎమ్మెల్యేలు తమ సేవలను కొనసాగించారు.నియోజకవర్గం కోల్పోయిన వైనంలిఅమర చింత నియోజకవర్గం 2009లో రాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా కొత్తగా దేవరకద్ర నియోజకవర్గం ఏర్పాటు కావడంతో చిన్నచింతకుంట, దేవరకద్ర ,ఈ రెండు మండలాలు దేవరకద్ర నియోజకవర్గంలో చేరినవి.ఇక్కడ ఉన్న ఆత్మకూరు, అమరచింత, నర్వ మండలాలు మొత్తం నియోజకవర్గంలో కనవ డడం జరిగింది. దీనితో ఈ ప్రాంతం అంత ఆదరణ కోల్పోయినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గం కోల్పోకుండా అప్పట్లో అనేక వ్యతిరేక కార్యక్రమాలు చేసినప్పటికీ పునర్విభజన కమిటీ పట్టించుకోలేదు . ఈ ప్రాంతంలో రాజుల సంస్థానాల నుండి పాలన కేంద్రంగా కొనసాగిన పూర్వపు సంస్థానాల గురించి ప్రస్తుత పునర్విభజన కమిటీ పట్టించుకోలేదని తెలిపారు. ముఖ్యంగా పునర్విభజన కమిటీ ఒక నియోజకవర్గం లేదా ప్రధాన కేంద్రానికి భౌగోళికంగా నాలుగు వైపులా రహదారులు వివిధ గ్రామాలు ఉండాలి, అటువంటి ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు అప్పట్లో నియోజకవర్గ కమిటీ తెలియజేసింది.దీనితో అమరచింత నియోజకవర్గ వర్గం రద్దయినట్లు అయింది.ఈ ప్రాంతం కృష్ణా నది తీరానికి ఉండడంతో భౌగోళికంగా కృష్ణానదిని తీరప్రాంతంగా గుర్తించి, అప్పటి నియోజకవర్గ విశ్లేషకులు విభజన కమిటీ అమరచింత నియోజకవర్గాన్ని తొలగించినట్లు తెలిసింది. రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమంలి2016లో జిల్లాల పునర్విభజన ప్రక్రియ సందర్భంగా జులైలో ఆత్మకూరు పట్టణ కేంద్రంగా మొదలైన రెవెన్యూ డివిజన్ కోసం ఆత్మకూరు పట్టణంలో రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమం ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం పునర్ విభజన కమిటీ దృష్టికి తీసుకు వెళ్లేందుకు గాను ఆత్మకూరు పట్టణంలో నిరసన కార్యక్రమాలు, దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూర్ పరిసర ప్రాంతా ప్రజలు అందరూ ఏకతాటిగా పార్టీలకు అతీతంగా, కుల ,మతాలకు అతీతంగా ,వచ్చి రెవెన్యూ సాధన సమితి అని ఒక సమితిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది .దీనితో ఒక్కరోజు కాదు, రెండు రోజులు, దాదాపు 65 రోజులు దీక్షలు కొనసాగించారు. రెవెన్యూ డివిజన్ కోసం ఆత్మకూరు పట్టణంలో కొనసాగిస్తున్న తీసేసేయడానికి వివిధ పార్టీల నాయకులు, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, అప్పటి ఎంపీ జితేందర్ రెడ్డి ,ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం సభ్యులు చిన్నారెడ్డి, మండల,జిల్లా,రాష్ట్ర,నాయకులు సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు.పలువురు నాయకులకు వినతి పత్రాలు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ విషయం అప్పట్లో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎన్నికలలో వాగ్దానాలు.లిఅసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ఈ ప్రాంత ప్రజలకు కచ్చితంగా రెవెన్యూ డివిజన్ సాధించి పెడతామని హామీ ఇచ్చారు.శాసనసభలో ప్రస్తావన ప్రస్తుత మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీహరి ఫిబ్రవరి14, 2024న ఆత్మకూరు ప్రజల ఆకాంక్షను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత ప్రజలు ఎప్పటి నుంచో చిరకాల వాంచగా రెవెన్యూ డివిజన్ కోరుతున్నారని కావున ప్రభుత్వం పరిశీలించి రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెవిన్యూ డివిజన్ గా ఆత్మకూరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటి స్తారని ఆశతో ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.

కావలసిన కార్యాలయాలు, సదుపాయాలున్నాయి

రెవెన్యూ డివిజన్ కు కావలసిన కార్యాలయాలు, సదుపాయాలు ఉన్నాయి, వనపర్తి జిల్లాలో ప్రస్తుతం ఒక్క డివిజన్ వనపర్తి ఉన్నది,కావున డివిజన్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు రెవెన్యూ డివిజన్ కోసం రెవిన్యూ డివిజన్ సాధన సమితిలో ఉండి ప్రత్యక్ష పోరులో చాలా ప్రయత్నం చేయడం జరిగింది."

సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి ,ఆత్మకూరు.

తప్పకుండా డివిజన్ చేయాలి

రెవెన్యూ డివిజన్ కోసం సాధన సమితిలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రతిరోజు ఒకరు దీక్షలో సన్నద్ధం చేయడం వంటి కార్యక్రమాలను చురుకుగా పాల్గొని రెవెన్యూ సాధన కోసం కృషి చేయడం జరిగింది. ఆత్మకూరు పట్టణంలో అనేక కార్యాలయాలు ఉన్నాయి కావున తప్పకుండా డివిజన్ చేయాలని కోరడం జరుగుతుంది.

గద్దం శ్రీనివాస్ యాదవ్,
రెవెన్యూడివిజన్ సాధన సమితి సభ్యులు ఆత్మకూర్

సమస్యల సాధనకు ఉద్యమించాలి

- ఐద్వా మహిళా సంఘం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, అనిత

నవతెలంగాణ -పానగల్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఐద్వా మహిళా సంఘం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ అనితలు డిమాండ్ చేశారు.శుక్రవారం పాన్గల్ మండలం తండాలో ఐద్వా మహిళా సంఘం సమావేశం అనిత అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా ఐద్వ మహిళా సంఘం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. మహిళలు పై దాడులు జరుగుతున్న పట్టించు కోవడం లేదన్నారు.సమానం పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టాలు ఉన్న అమలు చేయ డంలో అలసత్వం వహిస్తున్నాయన్నారు. మహిళలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, మహిళలకు రూ. 2 500, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500లకు అందిస్తామని, మహిళలకు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. ఆగస్టు మూడు నాలుగు తేదీలు ఐద్వా మహాసభలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి అన్ని రకాల తీర్మానాన్ని మహాసభ ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యల పై ఐద్వ మహిళా సంఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి వచ్చే సమస్యలపై దశల వారి పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం గ్రామ కార్యదర్శి శాంతమ్మ , ఉపాధ్యక్షురాలు సాలమ్మ,సాయి, కార్యదర్శి చిలకమ్మా , మణికం మాణిక్యమ్మ , కోశాధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాలకు దహన సంస్కారాలు





నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు, వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన వారు గురువారం సాయంత్రం శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇట్టి ప్రయాణ దైవ దర్శన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆత్మకూరు పట్టణానికి చెందిన12మంది, వారిలో ముగ్గురు కర్నూలు పట్టడానికి చెందినవారు, తుఫాను తీసుకొని దైవ దర్శనం యాద్రాద్రి కి వెళ్లారు. తిరిగి వచ్చే కార్యక్రమంలో కరీంనగర్ నుండి శంషాబాద్ రింగ్ రోడ్డు నందు కారు వేగంగా వచ్చి వెనుక వైపు నుండి తుఫాను బలంగా ఢీకొట్టడంతో తుఫాను ఎగిరి పడడం జరిగింది.ఈ తుఫాన్ లో ఉన్న డ్రైవర్ తాజ్ ,వరలక్ష్మి సంఘటన ప్రదేశములో చనిపోవడం జరిగింది మిగతా వారిని, ఔటర్ పెట్రోలింగ్ సిబ్బంది శంషాబాద్ లోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అట్టి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు నెలల బాలుడు మృతి చెందడం జరిగింది. మిగతావారు శంషాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. సమీప బంధువులు తిరిగి నిమ్స్ ఆసుపత్రికి కి తరలించినట్లు తెలిసింది. మృతుల భౌతికకాయలు శుక్రవారం సాయంత్రానికి రాక. ఆత్మకూరు పట్టణానికి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను హైదరాబాదులోనే ఉస్మానియ ఆసుపత్రి నుండి నేరుగా వారి ఇల్లు దగ్గరికి తీసుకురావడం జరిగింది.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ప్రమాదంలో మరణించిన రెండు నెలల బాలుడు కీర్తి, నాగేంద్రం, కుమారుడు చనిపోయారని తెలిపారు. వీరి సొంత గ్రామం కర్నూల్ పట్టణం అయితే కీర్తికి తీవ్రంగా గాయపడ్డడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది అక్కడే భర్త ఉండడంతో కేవలం బాలుడి అంత్యక్రియలు పాల్గొనక పోవడం తో బంధువులు దాన సంస్కారాలు చేశారు.

ప్రతి శుక్రవారం డ్రై డే

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్



నవతెలంగాణ - పెబ్బేరు

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్రమోహన్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ లో, కంచిరావుపల్లి లోజరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే పై పట్టణ ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటి ముందర, ఇంటి పైకప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్, పగిలిపోయిన కుండలు, పూలకుండిలు, ఎయిర్ కూలర్లు, సిమెంట్ ట్యాంకులలో, పాత టైర్లు లో నీళ్ల నిలవకుండా చూసుకోవాలని వైద్య సిబ్బందికి పట్టణ ప్రజలకు తెలిపారు. అలాగే పెబ్బేరు మండలం కాంచిరావు పల్లి గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, యోగేష్, లావణ్య, వెంకట నర్సమ్మ , ఆశాకార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, బ్రీడింగ్ చెక్కర్స్, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - వీపనగండ్ల

మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. అంతకుముందు గ్రామంలో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ మహబూబ్ పాషా, మండల కమిటీ సభ్యులు ఖాజా హుస్సేన్ రవిప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ, బీసీ పలు కాలనీలలో డ్రైనేజీ లేక రోడ్లమీద మురికి నీరు ప్రవహిస్తుందని, ఉన్న డ్రైనేజీల్లో చెత్త నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని కాలనీ వాసులకు అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందన్నారు. అర్హులైన వారికీ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలని అన్నారు . మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం. నాయకులుమధుగంశ్రీనివాసులు, అహ్మద్, కృష్ణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్

నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చల్మారెడ్డి అధ్యక్షతన సీపీఐ గ్రామ శాఖ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ బొల్లారంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు . భీమ కాల్వలో జమ్ముగడ్డి తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పనులు చేపట్టడం జరిగిందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టడంతో భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలతోనే సాధ్యమని, ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఒక గోపాల్, సీపీఐ మండల నాయకులు వంక కురుమయ్య మాజీ వాడి సభ్యురాలు శివలీల, స్వామి యాదగిరి, కురుమయ్య, వినోద్ కుమార్, శివకుమార్, చాంద్ పాషా ఎండీ అమీర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మూలమల్ల రహదారి

- నిలిచిన బస్సు సౌకర్యం
- ఇబ్బందుల్లో విద్యార్థులు, ప్రజలు



ఆత్మకూరు : మండలంలోని మూలమల గ్రామం రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైంది. రోడ్డుగుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు ,గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ గ్రామానికి సంబంధించి రహదారికి సంబంధించి ఇదివరకు 2016లో కృష్ణ పుష్కరాల సందర్భంలో 11 కిలోమీటర్ల మేర రూ.8 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరుకావడంతో అప్పటి ఎమ్మెల్యే పనులు ప్రారంభించారు. ప్రారంభంలోనే గుత్తేదారు కొంత పని ప్రారంభించి నిధులు సరిపోవు అనే ఉద్దేశంతో మధ్యలోనే వదిలి వెళ్లారు. దీంతో తిరిగి ఇప్పటివరకు రోడ్డు నిర్మించకపోవడంతో వాహనదారులు గ్రామానికి చెందిన విద్యార్థులు, కళాశాల విద్యార్థులు ప్రతిరోజు ఆత్మకూరు పట్టణంలో విద్యను అభ్యసిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు విద్యార్థులు, గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఇదివరకు గద్వాల, నందిమల్ల, ములమల గ్రామం నుంచి ఆత్మకూరుకు బస్సు సౌకర్యం ఉండేదని, అయితే గత కొంతకాలంగా రోడ్డు గుంతలు ఏర్పడడంతో, ఆర్టీసీ అధికారులు బస్సును నిలుపుదల చేశారు. దీంతో విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వచ్చే విద్యార్థులు వివిధ పనులు నిమిత్తం ఆత్మకూరుకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. గతంలో ఉన్న కాంట్రాక్టర్‌ను రద్దు చేయడంతో తిరిగి కొత్త కాంట్రాక్టర్ ఎవరు రాకపోవడంతో రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం ఆగస్టు 17, 2024 www.navatelangana.com



200 రోజులు పని కల్పించాలి

- తెలంగాణ వ్య.కా.స. జిల్లా కార్యదర్శి పి.నరసింహ
- కనీస వేతన చట్టాన్ని సవరించి కూలి రేట్లు పెంచాలి

నవతెలంగాణ-కోడేరు

ఉపాధి హామి పథకంలో సంవత్సరానికి 200రోజుల పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘ ముఖ్య నాయకులు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసంఘటిత రంగ గ్రామీ ణ పేదలకు ఉపయుక్తంగా ఉండే కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి సవరణ చేసి ప్రస్తుత నిత్యవసర వస్తువుల ధరల కనుగుణంగా కూలీ రేట్లు పెంచాలన్నారు. రాత్రింబవళ్లు వ్యవసాయ పొలాల్లో పని చేస్తూ దేశానికి తిండి గింజలను అందిస్తున్న వ్యవసాయ కూలీలకు ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవడంలో అలసత్వం వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలకు అనుకూలంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలి రేట్లు పెంచి వ్యవసాయ కూలీల ఆర్థిక స్తోమతను పెంచేందుకు ప్రభుత్వాలు దోహదం చేయాలన్నారు. కనీస వేతనాలు చట్టాన్ని దశాబ్దాలకు పైగా పెండింగ్‌లో పెట్టి చట్టం సవరణ చేయకపోవడం ప్రభుత్వాలకు వ్యవసాయ కూలీల పట్ల ఉన్న అశ్రద్ధకు నిదర్శనమన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ పెరిగిన నేపథ్యంలో రోజురోజుకు కూలీల పని దినాలు వ్యవసాయ రంగంలో పడిపోవడం వల్ల ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు ఇప్పటికీ సొంత పక్కా ఇల్లు లేక పూరి గుడిసెల్లో మగ్గుతున్నారని, తక్షణమే గ్రామాలలో సర్వే చేసి అర్హులైన పేద కూలీలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు లేక చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం రేషన్ కార్డులను జారీ చేయాలన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఉపాధి కూలీలందరికీ ఏడాదికి రూ.12వేల పథకాన్ని అమలు చేయాలని ప్రతి మహిళకు రూ.2500 నెలకు ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. మండలంలో సామూహిక సమస్యలు చాలా పేరుకుపోయాయని వివిధ గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. పలు గ్రామాల్లో పారిశుధ్యం పడక వేసిందని, విద్యుత్తు సౌకర్యం ఎస్సీ, బీసీ కాలనీలో ఉండడం లేదని పైపులైన్ల లీకేజీ వల్ల మిషన్ భగీరథ పైపులైన్లు పలు గ్రామాల్లో కలుషితం అవుతున్నాయన్నారు. గ్రామాల్లో దోమల బెడద ఎక్కువైందని దోమల నివారణ కోసం పంచాయతీరాజ్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో సంఘం మండలాధ్యక్షుడు బి.అధ్యక్షతన, మండల కమిటీ సభ్యులు ఆది భాస్కర్, కుర్వ నాగేంద్రం, వి.రాజు, శివ, రమేష్, రేణుక, తుర్కదిన్నె రాములు, మాచుపల్లి పి.రాములు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా దేవ సహాయం

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్‌గా జిల్లా జడ్పీ సీఈఓగా విధులు నిర్వర్తిస్తున్న దేవ సహాయంను నియమిస్తూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

జిల్దార్ తిప్ప చెరువుకు కేఎల్ఐ ద్వారా సాగునీరు అందించాలి

- సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బాలపీర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలో ముక్కిడి గుండం గ్రామంలో జిల్దార్ తిప్పా చెరువుకు సాగునీరు అందించాలని ముక్కిడి గుండం గ్రామ బస్టాండ్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం గ్రామ శాఖ కార్యదర్శి బి.బాలపీర్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ముక్కిడి గుండం మల్ల చింతలపల్లి సరిహద్దుల్లో ఉన్న జిల్దార్ తిప్పా చెరువు సాగునీరు లేక రైతాంగానికి తీవ్ర ఇబ్బంది కలుగుతావుందన్నారు. రాజకీయ పాలకులు ఎన్నికలు వచ్చినప్పుడల్లా సాగునీరు అందిస్తామని చెప్పడమే తప్ప చేయడం లేదన్నారు . పక్కనే కృష్ణమ్మ పొంగిపొర్లుతున్న సాగునీరు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ఈ ప్రాంతంలో సాగునీరు అందించడానికి పాలకులకు చిత్తశుద్ధి లేదు కానీ, అనేక వేల కిలోమీటర్లు నీటిని తరలించడానికి ఉన్న శ్రద్ధ చూపడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రాంత రైతుల పైన ఆలోచన చేసి ముక్కిడిగుండం గేమ్ నాయక్ తండ, మొల్ల చింతలపల్లి, మల్లా బస్వాపురం నాలుగు గ్రామాల్లో ఉన్న రైతాంగానికి సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం పాలకులు స్థానిక మంత్రి శ్రద్ధ పెట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ ప్రాంత రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక యుద్ధ ప్రాతిపదికన చెరువుకు సాగునీరు అందించి ఆదుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు. లేని యెడల రైతంగానే సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు వెంకట్‌స్వామి, శంకర్, బాల కృష్ణయ్య రాముడు, బాలస్వామి, కృష్ణయ్య, కర్రెన్న, బొజ్జమ్మ, లలితమ్మ, బుజ్జి, సాలమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

నిర్వాసితుల హామీలన్నీ అమలు చేయాలి

- వట్టెం రిజర్వాయర్ పనులను అడ్డుకున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు
- తహసీల్దార్, ఎస్ఐల హామీతో నిరసన విరమణ

నవతెలంగాణ-బిజినేపల్లి

పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న వట్టెం (వెంకటాద్రి) రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. మండలంలోని వట్టెం రిజర్వాయర్ పనులు చేస్తున్న హెచ్ఎస్ కంపనీ ముందు ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు, భూములు కోల్పోయి పరిహారం అందని బాధితులు శుక్రవారం టెంట్ వేసి బైఠాయించి పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన ముడావత్ రాము నాయక్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం అవసరమైన 4,500 ఎకరాల భూమితో పాటు నివాస గృహాలను, దేవాలయాలను, తాత, ముత్తాతల సమాధులను సర్వం త్యాగం చేస్తే ప్రభుత్వం కానీ, సంబంధిత గుత్తేదారులు కానీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణం కోసం ప్రభుత్వం 61.50 ఎకరాల భూమి కేటాయించింది. అందులో 466 నిర్వాసితులకు ఇండ్లు, పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ వంటి మౌళిక వసుతల కల్పనతో పాటు దేవాలయాల నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని కేటాయించింది. కాలనీలో సీసీ రోడ్లు, విద్యుత్ లైన్ పనులు, అండర్ డ్రైనేజీ, వాటర్ లైన్ పనులు చేపట్టిన ఇప్పటి వరకు ఆలయాల నిర్మాణానికి ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదన్నారు. ఈ నెల 29న కనీసం అంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట చేసుకుందామని ఆలయ నిర్మాణం కోసం కేటాయించిన భూమిలో దిమ్మె ఏర్పాటు చేస్తుంటే గతంలో ఉన్న భూమి యజమానులు అడ్డుకుంటున్నారని తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు, ఎస్ఐ నాగశేఖర్ రెడ్డిలకు వివరించారు. అక్కడే ఉన్న హెచ్ఎస్ జీఎం సుబ్రమణ్యం సమాధానం చెబుతూ ఆలయ నిర్మాణానికి ఒప్పుకున్న ఆర్థిక సాయాన్ని వచ్చే నెలలో ఆలయ కమిటి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారం రోజుల్లో భూసర్వే చేసి బౌండరీ ఏర్పాటు చేస్తామని తహసీల్దార్, ఎస్ఐలు హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో తిరుపతి నాయక్, పాండు నాయక్, రాములు నాయక్, దాసు, భగవంతు, బాల్‌రామ్, మల్లయ్య తదితరులు ఉన్నారు.



21న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-ఉప్పునుంతల



అచ్చంపేట పట్టణం టీఎన్జీవో భవన్‌లో ఈ నెల 21న నిర్వహించే సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్.దేశ్యనాయక్ పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. శుక్రవారం భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సభకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ హాజరవుతారన్నారు. గ్రామాల సమస్యల పై అధ్యయన యాత్రలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పాడి రైతుల డబ్బులను ఇవ్వాలన్నారు. ఈ మండల స్థాయి సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు, సీపీఎం మండల నాయకులు గొడుగు వెంకటయ్య, ఆలూరి రాములు, పానుగంటి శ్రీరాములు, పానుగంటి చిన్నారవి, పార్టీ సానుభూతి పరులు కేసుమాల్ల సైదులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందాలి

- కలెక్టర్ బాదావాత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పంట రుణమాఫీ పథకం అర్హులైన రైతులందరికీ అందే విధంగా చూడాలని కలెక్టర్ బాదావాత్ సంతోష్ జిల్లా బ్యాంకు అధికారులను కోరారు. పంట రుణమాఫీ పథకం 2024 పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైతుల చేతికి అందాలని స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటునందించాలని సూచించారు. పంట రుణమాఫీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ అధికారులు తమకు ఎదురవుతున్న సమస్యలు కలెక్టర్‌కు వివరించారు. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్ కావడం, టెక్నికల్ ఇష్యుస్, అడ్రస్‌లో మార్పు, డీబీటీ ఫెయిల్యూర్, అకౌంట్ నెంబర్స్ తప్పుగా ఉండడం లాంటి కారణాల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని కలెక్టర్‌కు తెలిపారు.

రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికా రులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించి జిల్లాకు మంచిపేరు వచ్చేలా చూడాలని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాం గం దృష్టికి తేవాలని, రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా, సంయమనంతో వ్యవహరించాలన్నారు. వారంలోగా తిరిగి బ్యాంకర్లతో జిల్లా మంత్రి సమీక్షా సమావేశం నిర్వహిస్తారని, తదుపరి సమావేశానికి ఎంత మంది రైతులకు లోన్ రెన్యువల్ చేశారో పూర్తి వివరాలతో బ్యాంక్ అధికారులు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఎల్‌డీఎం శ్రీనివాస్, జిల్లాలోని బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలి : కలెక్టర్

నవతెలంగాణ-తెలకపల్లి



రుణమాఫీ విషయంలో మళ్లీ రుణాలు అందజేసే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించి వివిధ రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ధరణి సమస్యలు, రైతుల రుణమాఫీ గురించి తెలుసుకోవడం, అంగన్వాడీల పనితీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ధరణీ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో తహసీల్దార్ పాండు నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయానికి చేరుకొని సిబ్బందిని రుణమాఫీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ వచ్చిన వారికి మళ్లీ రుణాలు వెంటనే మంజూరు చేస్తున్నందుకు పీఏసీఎస్ పనితీరును, రైతులకు అందిస్తున్న సేవలకు పీఏసీఎస్ సిబ్బందిని అభినందించారు . ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాండు నాయక్, మండల వ్యవసహాయాధికారి డి.సందీప్ కుమార్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



గౌడ కులస్తులకు గౌరవం తెచ్చిన ముద్దుబిడ్డ దళిత బహుజనుల విప్లవ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు జరిగిన అవమానాన్ని ప్రజలు దోపిడికి గురవుతున్న విషయాన్ని పసిగట్టిన పాపన్న గౌడ్ అణగారిన వర్గాల అండతో ఒక సైన్యం ఏర్పాటు చేసుకొని సామాన్య ప్రజలకు అండగా నిలిచారన్నారు. పాపన్న గౌడ్ తన కోసం కాకుండా సామాన్య ప్రజల బాగు కోసం ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల సహకారంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని గౌడ సోదరులకు తన సహకారం ఉంటుందని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులంలో పుట్టినప్పటికీ కేవలం తన గురించి తన కుటుంబం గురించి కాకుండా అణగారిన ప్రజల పక్షాన పోరాడిన వీరుడన్నారు. ఆయనను ఎన్నటికీ మర్చిపోరాదన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను గతంలో మరుగున పడేశారని లండన్ మ్యూజియంలో ఆయ న విగ్రహం ఆయన చరిత్ర ఉండడాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆయన చరిత్రను పుస్తకాల ద్వారా ప్రచురించామన్నారు. అనంతరం విగ్రహ దాత వంగ మణెమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లయ్య గౌడ్, మండల అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, జోగు ప్రదీప్, రవీందర్ రెడ్డి, దానం బాలరాజ్, ఉస్మాన్, దేవస్వామి , భాస్కర్ రెడ్డి, ముబారక్, దామోదర్ రెడ్డి, పరంధాములు గౌడ్, భాస్కర్ గౌడ్, నాగేంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నేరాళ్ల పల్లి మనోహర్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంలో ప్రైవేట్ ఆస్పత్రులు భాగస్వామ్యం కావాలి : ఎమ్మెల్యే



తెలకపల్లి : ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ప్రైవేట్ ఆస్పత్రులు భాగస్వామి కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవా రం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసి న శ్రీ దివ్య పాలి క్లినిక్‌ని ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాల్లో కూడా ఎంబీబీఎస్ చేసిన మంచి డాక్టర్లను ఏర్పా టు చేసి వైద్యం చేయించడం ఎంతో అభినందిం చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మాములపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సింగల్ విండో డైరెక్టర్ రాజ మహేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బాల గౌడ్, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి శ్రీను, జిలాని, డాక్టర్ అలేఖ్య, మల్లేష్ పాల్గొన్నారు.



ఓవర్ హెడ్ ట్యాంక్‌ల పరిశీలన

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపాలిటి 20 వార్డులకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటంలో గల ఓవర్ హెడ్ ట్యాంక్‌లను మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య పరిశీలించి అక్కడ మెగా కంపెనీకి సంబంధించిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు కురువడం వలన కృష్ణా నది వరద ఎక్కువగా రావడం వలన మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే మోటార్‌లలో వండ్రు చేరడం వలన నీరు సరఫరా తక్కువగా వస్తుందని, విషయాన్ని కొల్లాపూర్ మున్సిపాలిటీ ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చైర్‌పర్సన్ సంబంధిత మిషన్ భగీరథ డీఈతో ఫోన్‌లో ఇట్టి విషయాన్ని తెలిపారు. స్పందించిన డీఈ తక్షణమే తన క్రిందిస్థాయి అధికారులు సిబ్బంది నీ సమన్వయం చేసి కొల్లాపూర్ మున్సిపాలిటికి నాణ్యమైన తాగునీరు సరఫరా చేయిస్తానని తెలిపారు. ఆమె వెంట కౌన్సిలర్ షేక్‌రహీం పాష, మెగా కంపెనీ సిబ్బంది, కొల్లాపూర్ మున్సిపాలిటీ వాటర్ లైన్ సూపర్ వైజర్ నాగి, వాటర్ లైన్‌మెన్ జావెద్, శేఖర్, గోపాల్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పెంట్లవెల్లి

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ నల్ల పోతుల గోపాల ఆధ్వర్యంలో శుక్రవారం బాధిత కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద కృష్ణారావు, పలుస రవి గౌడ్, ఎదుల కృష్ణయ్య, కావాలి ఈశ్వరయ్య, దొబ్బలి వెంకటయ్య, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎంకు ధన్యవాదాలు : శ్యాంప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌ను శాసన మండలి సభ్యుడుగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం జనసమితి జిల్లా అధ్యక్షుడు మొసలి శ్యాంప్రసాద్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సకల జనులను ఏకతాటి పైన నడిపించిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముందుండి పోరాడిన కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా నియమించి చట్టసభల్లో ప్రజా గొంతుకై ప్రజల సమస్యల పైన మాట్లాడే అవకాశం వచ్చిందని, ఇది తెలంగాణ ప్రజల విజయమని తెలిపారు. కేసీఆర్ ఎన్ని కుట్రలు పన్నినా మంచే విజయం సాధించిందని, ఇప్పటికైనా కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలని కోదండరామ్‌ను శాసన మండలి సభ్యుడుగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ నాగర్‌కర్నూల్ తెలంగాణ జన సమితి పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

'పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి'

నవతెలంగాణ-కందనూలు

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుగౌడ్, బలుమల ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం లక్ష్మాచారి భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బకాయిలు గత 3ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొత్తం బకాయిలు ఒకేసారి విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయకపోవడం సరికాదన్నారు. వెంటనే స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం ఒకటేసారి విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో అసెంబ్లీ సమావేశాలను సైతం అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభించే వరకూ దీక్షలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్
- అధ్వాన బురద రోడ్డుతో ప్రజల అవస్థలు
- మంజూరై నిలిచిన బీటీ రోడ్డు పనులు
- ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-తెలకపల్లి





మండల పరిధిలోని కారువంగ గ్రామ పంచాయతీ పరిధిలోని నందిపేట గ్రామం మీదుగా జమిస్తాపూర్ వరకు అధ్వానంగా ఉన్న బురద మట్టిరోడుతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని గతంలో ఈ రోడ్డు మంజూరై నిలిపివేసిన బీటి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కారువంగ నుండి జమిస్తాపూర్ వరకు బీటీ రోడ్డు పనులు వేయాలని కోరుతూ రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను కార్వంగ గ్రామంలో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్ల నుంచి కారువంగా గ్రామం నుండి జమిస్తాపూర్ గ్రామం వరకు మూడు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు పనులు చేపట్టాల్సి ఉన్న అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన రోడ్డు పనులు ఎక్కడికక్కడ ఆగిపోయి వర్షాలు కురుస్తున్నప్పుడు బుదదమయమై రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. కారువంగలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బ్యాంకు, పోస్టాఫీస్ ఉండటం వలన జమిస్తాపూరు, నందిపేట గ్రామాల నుంచి విద్యార్థులు, వృద్ధులు, రైతులు పాఠశాలకు, బ్యాంకు పోస్టాఫీస్ అవసరాల కోసం రోజు రాకపోకలు కొనసాగిస్తుంటారని, ఇంత ప్రాధాన్యత కలిగిన రోడ్డును అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇంత నిర్లక్ష్యానికి కారణమైన కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇవ్వాలని, తక్షణమే రోడ్డు పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే కారువంగా, నందిపేట, జమిస్తాపూర్ రైతుల అనంత సమీకరించి కారువంగ గ్రామం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలకు సీపీఐ(ఎం), బీఎస్పీ, కాంగ్రెస్ మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గోపాసు లక్ష్మణ్, విజయ గౌడు, గ్రామ మాజీ సర్పంచ్ పరశురాములు, నందిపేట భాస్కర్, మాజీ వార్డు సభ్యురాలు లక్ష్మమ్మ, బీఎస్పీ నాయకులు నాగరాజు, చెన్నయ్య, రంగయ్య, గాజుల వెంకటయ్య, బోయ బాలస్వామి, మహిళా రైతులు ఆవుల బాలమ్మ, జింకల శాంతమ్మ, పులి వెంకటమ్మ, నందిపేట గ్రామ యువకులు వెంకటయ్య, నాగరాజు, ఈశ్వర్, మహేష్, దూల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి





మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళలంటే కేటీఆర్‌కు ఏ మాత్రం గౌరవం లేదని మండిపడ్డారు. మహిళలపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ ఎజాస్, సంతోష్ యాదవ్, జమ్ముల శ్రీకాంత్ ఉన్నారు.

వెల్దండ : ఉచిత బస్సు ప్రయాణంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, ఎర్ర శ్రీను, హామిద్, పుల్లయ్య నాగేష్, రమేష్, శివరాజ్, కిస్టాలు , రామస్వామి, సమీర్ బాబా, భారత్ పాల్గొన్నారు.

దొంగను పట్టుకున్న వెల్దండ పోలీసులు

- 18 తులాల బంగారం రికవరీ
- దొంగ వివరాలు వెల్లడించిన వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని కొట్ర ఎక్స్‌రోడ్ సమీపంలో శుక్రవారం వాహన తనిఖీలో భాగంగా హైదరాబాద్ రామకృష్ణ గుడిసెలు అంబర్పేట ప్రాంతానికి చెందిన అల్లం శివ అనే దొంగను వెల్దండ పోలీసులు పట్టుకున్నట్లు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఎస్సై కురుమూర్తితో కలిసి దొంగ వివరాలను వెల్లడించారు. కొట్ర ఎక్స్‌రోడ్ సమీపంలో వాహన తనిఖీలలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 1గంటల సమయంలో హైదరాబాదు వైపు నుంచి కల్వకుర్తి వైపు వస్తున్న టీఎస్ 07 హెచ్ జెడ్ 3212 నెంబర్ బైక్‌ను తనిఖీ చేసేందుకు పోలీసులు ఆపగా బైక్ నడుపుతున్న శివ అనే యువకుడు అనుమానాస్పదంగా వ్యవహరించడంతో పోలీసులు అనుమానంతో బైకును ఆపి తనిఖీ చేయగా ఆ బైక్ రైడర్ వద్ద నుండి కొంత బంగారం ఉన్నట్లు గుర్తించినట్లు సీఐ పేర్కొన్నారు.

బంగారం ఎక్కడి దని ప్రశ్నించగా దాని గురించి అతడిని విచారించగా సరైన వివరాలు చెప్పకపోవడంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా శివ అనే యువకుడు గత నెల రోజులుగా వెల్దండ, కల్వకుర్తి, ఊరుకొండ, మిడ్జిల్ మండలాల్లో చోరీలకు పాల్పడ్డట్లు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రధానంగా వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో ఒక ఇంటిలో చోరీకి పాల్పడి 2తులాల బంగారం, కుప్పగండ్ల గ్రామంలో 7తులాల బంగారు ఆభరణాలు, ఊరుకొండ మండలంలోని రేవల్లి గ్రామంలో 3.5 తులాల బంగారు ఆభరణాలు, కల్వకుర్తి మండలంలోనీ యంగంపల్లి గ్రామంలో 0.5 తులాల బంగారం, అలాగే మిడ్జిల్ మండలంలోని వడ్యాల గ్రామంలో 4 తులాల బంగారం, అతను మొత్తంగా 18 తులాల బంగారం దొంగిలించినట్టు ఒప్పుకున్నట్లు తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని అతడి నుంచి రికవరి చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం నిమిత్తం శనివారం కల్వకుర్తి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ తరలించనున్నట్లు పేర్కొన్నారు. కేసు చేదనలో కృషి చేసిన వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, కురుమూర్తి, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వైభవ్ హైకోర్టు అభినందించినట్లు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
శనివారం | ఆగస్టు 17, 2024 | www.navatelangana.com

పెండింగ్ కేసులపై సమీక్ష



నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్ కేసులపై డీఎస్పీ ఎన్. లింగయ్య సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం మక్తల్ సర్కిల్, మరికల్ సర్కిల్ పరిధి లోని పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులపై సీఐ, ఎస్ఐ లను ఆయన అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులు పూర్తి చేయడానికి పలు సూచనలు చేశారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి.. ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్‌టీపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని అన్నారు. కేసులలో శిక్షల శాతం పెంచాలని, ప్రతి కేసులో క్వాలిటీ విచారణ ఉండాలని, పూర్తి పారదర్శకంగా విచారణ చేయాలని అన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. గంజాయి,గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. ఆత్మహత్యల కేసులలో అన్ని కోణాలలో విచారణ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా ఛేదించాలన్నారు.కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయో గించాలన్నారు. పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకొని తమతమ పోలీస్ స్టేషన్ పరిధిలో అప్ర మత్తంగా ఉంటూ విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేక మవుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి వాహనాల స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, వాహనదారులకు అప్పటివరకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ లు చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు భాగ్యలక్ష్మి రెడ్డి, ఎండీ నవీద్,మురళి, రమేష్,కుర్మయ్య, స్టేషన్‌రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా కేటీఆర్ క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా బస్సులలో ఉచిత ప్రయాణం చేసే సౌకర్యం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు మాజీ మంత్రి కేటీఆర్ జీర్ణించుకోలేక మహిళల పట్ల చులకనగా మాట్లాడిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలలో ప్రత్యేకంగా మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణించే సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో ఓర్వలేని కేటీఆర్ బస్సులలో మహిళలతో బ్రేక్ డాన్సులు, క్లబ్ డాన్సులు చేయించుకున్న పర్వాలేదు, అంటూ మహిళలపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగదన్నారు. కేటీఆర్ వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. గతంలో బాధ్యత గల హోదాలో పనిచేసిన కేటీఆర్ మాట్లాడిన మాటలకు రాష్ట్రంలోని మహిళలందరూ మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఇక మీదట మహిళల పట్ల మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే కేటీఆర్‌కు మహిళలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

మత్స్యసహకార సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఫిషరీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా మత్సశాఖ సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్సశాఖ సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ త్వరగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో సర్వసభ్య సమావేశం నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాత్స్య శాఖ డైరెక్టర్స్ రామకృష్ణ, ఆనంద్, పెద్ద విజయ్ కుమార్, సరోజ, ఎదురింటి శ్రీనివాసులు, ఉషనప్ప తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ



నవతెలంగాణ - మక్తల్

రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. బాలనర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం మక్తల్‌లో నారాయణపేట జిల్లా సీపీఐ పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ రేషన్ కార్డు లేకున్నా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. బ్యాంకు అధికారులు కూడా సహకరించే విధంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులందరికీ మొదటి విడత నుంచి మూడో విడత వరకు రేషన్ కార్డు లేకున్నా రైతులందరికీ రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.అలాగే రైతులకు రైతు భరోసా కూడా సెప్టెం బర్ నెలలో ఇచ్చే విధంగా చూడాలని, భూమిలేని రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను వర్తింపచేయాలని తెలం గాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీపీఐ జిల్లా కార్యదర్శి, సీహెచ్ కొండన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్ , సంతోష్ , వెంకటేష్ , నాగరాజు , నర్సింలు , శివ,సీ. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నర్వ మండల కేంద్రం బంద్

నవతెలంగాణ - నర్వ

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శనివారం నర్వ మండల కేంద్రంలో బంద్ నిర్వహిస్తున్నట్లు నర్వ హిందూ ఐక్య వేదిక కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బంద్‌తో పాటు సామూహిక ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రతి హైందవ బంధువులు పాల్గొని హిందువులపై జరుగుతున్న దాడిని ఖండించి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. అన్ని వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు,హోటల్స్, స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాలని కోరారు.

నేడు మెగా జాబ్‌మేళా



నవ తెలంగాణ - నారాయణపేట/కోస్గి

నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలోని పంచాక్షరి ఫంక్షన్ హాల్‌లో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట, కొడంగల్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సౌజన్యంతో పోలీసు శాఖ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో దాదాపు 50 కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనం రూ.12 వేల నుంచి ప్రారంభమవుతుందని,10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ తదితర విద్యార్హత కలిగిన యువతీ, యువకులు అర్హులని పేర్కొన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ, యువకులు వాల్ పేపర్‌లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుందని, అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ, యువకులు బయోడేటాతో పాటు స్టడి జిరాక్స్ సర్టిఫికెట్లతో ఉదయం 9 గం. వరకు కోస్గి పంచాక్షరి ఫంక్షన్ హాల్లో హాజరుకావాలని సూచించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- గ్రామాల్లో ఇంటింటా పూర్తిస్థాయిలో జ్వరాల సర్వే నిర్వహించాలి
- ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ
- ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్

నవ తెలంగాణ - ఇటిక్యాల

వర్షాకాల సీజన్ కావడంతో ప్రజలు వివిధ రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని, పభుత్వా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు డాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేసి పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించకుండా చూడాలని, గ్రామాలలో ఇంటింటా పూర్తిస్థాయిలో జ్వరాల సర్వే నిర్వహించి రోజువారీగా ఎంపీడీవోకు సమాచారం అందించాలన్నారు.మండలంలోని ఆయా గ్రామాలలో జ్వరాలు, డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి బారిన పడిన వివరాలను డాక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో జ్వరం తదితర రోగాల బారిన పడినట్లయితే ఆయా గ్రామాలలో శానిటేషన్ చేయాలని. ఫాగింగ్ వంటి పనులు చేపట్టాలని ఎంపీడీవో మహమ్మద్ హజార్ మోహినుద్దీన్‌ను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బందితో జ్వరాల సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించి మూడు రౌండ్లుగా నిర్వహించేలా చూడాలన్నారు. డాక్టర్లు. సిబ్బంది బాధ్యతగా పనిచేస్తే పేదలు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలకు అవసరమయ్యే మెటీరియల్ పై అడిగి తెలుసుకుని ఓపీ కేంద్రాన్ని పరిశీలించి గర్భిణులకు ఎన్నిసార్లు బీపీ పరీక్షలు నిర్వహిస్తారని అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు కనీసం మూడుసార్లు బీపీ చెక్ చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆసుపత్రికి గర్భిణీ స్త్రీలు చెకప్ కోసం వచ్చేవారికి రవాణా సౌకర్యం గురించి ఆరా తీశారు. చెకప్ కోసం సమయానికి రాని గర్భిణీ స్త్రీలను తిరిగి పిలిపించి చెకప్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు. సిబ్బంది. గ్రామాలలో పనిచేసే వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రి మైదానంలో పూర్తిస్థాయిలో గడ్డిని తొలగించి వివిధ రకాల పండ్ల మొక్కలు, పూలతో ఉండే ఆహ్లాదకరమైన మొక్కలను పెద్ద సంఖ్యలో పెంచి ఆసుపత్రికి అహల్లాదకర వాతావరణం ఉండేలా చూడాలని ఎంపీడీవో.ఏపీవో పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం ఆవరణలో డాక్టర్లతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం చాగాపురంలో గల పల్లె దవఖానాను జిల్లా స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు పరిశీలించారు. అందులో వైద్య సిబ్బంది నిర్వహించే పలు రికార్డులను పరిశీలించారు. గర్భిణులు, ప్రజలకు అందించే వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఏడాది కిందట నిర్మించిన పల్లె దవఖానాలో వర్షం వచ్చిన సమయంలో వర్షపు నీరు కారుతుందని, విద్యుత్ సౌకర్యం లేదని అదనపు కలెక్టర్ దృష్టికి ఏఎన్ఎంలు తీసుకువచ్చారు.కార్యక్రమంలో డాక్టర్లు సుష్మ, రాజశేఖర్ గౌడ్, ఎంఎహెచ్ ఈఓశేఖరయ్య, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, చంద్ర, నాగమ్మ ఏపీఓ శివ జ్యోతి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ఇటిక్యాలలో..



కోస్గిలో..

నవతెలంగాణ - కోస్గి

ఆసుపత్రికి వచ్చే గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వా సుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, హాజరు, మందుల వివరాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. రోగులకు అనునిత్యం అందుబాటులో ఉండేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యుల సేవలు అందిస్తున్నారా లేదా అని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమయ్యే పరికరాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పోలేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు పాలు, గుడ్లు, పౌష్టికాహారాన్ని అనునిత్యం మెను ప్రకారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, వర్షపు నీరు ఇంకిపోయేలా హార్వెస్టింగ్ విధానం ఏర్పాటు చేయాలని అధికా రులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం సమీపంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యత తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనుదీప్ తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ - నారాయణపేట

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ , నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి ఆదేశాల మేరకు.. శుక్రవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మను అంబేద్కర్ కూడలిలో దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం చేత కేటీఆర్ ఓర్వలేకఇష్టానుసారంగా మాట్లా డుతున్నారని అన్నారు. పదేళ్లలో తెలంగాణలో పబ్బు లు, క్లబ్‌లతో గబ్బు పట్టించిన కేటీఆర్ వెంటనే తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డి మాండ్ చేశారు. మరొసారి మహిళలపై అనవ సరంగా నోరు పారేసుకుంటే మహిళలే తిరగబడి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ ఎండీ సలీం, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఎండీ. గౌస్, బోయ శరణప్ప, యూసుఫ్ తాజ్, ఎరుకలి వెంకటయ్య, వెంకట్ రెడ్డి, జట్రం విష్ణు, జనార్దన్ గౌడ్,పల్ల అనిల్, బోయ విజయ్, మారెప్ప,మేస్త్రిఅంజి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధన్వాడ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు.. తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ఉచిత బస్సుల్లో ప్రయాణిస్తున్న తెలంగాణ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ధన్వాడ మండల కేంద్రంలో కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి , కార్యదర్శి రేణుక , లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చుతుంటే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని యావత్ తెలంగాణ మహిళా లోకం చీత్కరించుకొంటోందన్నారు. గత పదేళ్లపాటు వీరి నిర్వాకాన్ని జనం చూసి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా బుద్ధి రాలేదని తెలంగాణ అక్కా చెల్లెళ్ళు వాపోతున్నారన్నారు. భవిష్యత్తులో మరొసారి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మహిళలు తగు రీతిలో సమాధానం చెప్తారని అన్నారు. కేటీఆర్‌కు వ్యతిరేకంగా , వారి అహంకారపూరిత ధోరణికి నిరసనగా నినాదాలు చేస్తూ కేటీఆర్ దిష్టిబొమ్మకు నిప్పంటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరహరి ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు జెట్రేం లక్ష్మయ్యగౌడ్ , చిట్టెం. రాఘవేందర్‌రెడ్డి , నరేందర్‌గౌడ్ , ఊసు బాలకృష్ణ ,సుధాకర్ రెడ్డి , కేంచే నరేందర్ , గోపి , ఖదీర్ పాషా , రహ్మాన్ ఖాన్ , శాకీర్ , యూసుఫ్ , పూజారి నర్సింలు , హుసేనప్ప , రాజేష్ గౌడ్ , అచ్చుబాబు , స్పీకర్ లక్ష్మయ్య ,రాజు , రాముగౌడ్ , వీ. గోపి గౌడ్ , కేంచి .రఘువీర్ , బోయ నర్సిములు, బోయ నగేష్ , చైర్మన్ నర్సింలు , నవాబ్మియ , బోయ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని చిన్నకారుపాముల గ్రామానికి చెందిన శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉండగా ఇట్టి విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుకు అదే గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్, మైసమ్మ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, సలీంలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం రూ.15 వేల చెక్కు మంజూరు చేయించారు. శుక్రవారం సింగిల్ విండో చైర్మన్, మైసమ్మ దేవాలయం ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, సలీంలు బాధితుడు శ్రీశైలంకు చెక్కు అందజేశారు. మంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించిన మంత్రి జూపల్లికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని తారపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గౌవుళ్ల ఆంజనేయులు కూతురు మౌనిక బావిలో తన స్నేహితులతో కలిసి ఈత నేర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్, నాయకులు బాసు హను మంతు నాయుడు శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి, చిన్నారి భౌతిక కాయానికి పూల మాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యు లను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో రాము, రాజు నాయుడు, వెంకటేష్, తిమ్మప్ప, శివప్ప, రాజ గోపాల్, నల్లగట్టా రాము, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ డిప్లమో కోర్సులకు.. దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లొమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశాలకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. హైదరా బాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ద్వారా మూడేళ్ల డిప్లొమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుకు రాష్ట్ర వ్యాప్తంగా 60 సీట్లు కేటాయిం చబ డ్డాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ దరఖాస్తులను ఈ నెల 31 వరకు tsht.telangana.gov.in వెబ్సైట్ ద్వారా సమర్పించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం ఐ డీ ఓ సీ లో చేనేత, జౌళి కార్యాల యంలో సంప్రదించాలని కోరారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లో ప్రవేశాల వివరణ ఇచ్చేందుకు స్పెషల్ ఆఫీసర్ రతన్ కుమార్ ఈ నెల 17 న ఉదయం 10 గంటలకు, జిల్లాలోని హరిత హోటల్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోర్సు విషయాలు, ప్రవేశ పద్ధ తులు, తదితర వివరాలపై వివరించనున్నట్లు తెలిపారు. జోగు లాంబ గద్వాల, వనపర్తి , నాగర్ కర్నూల్ జిల్లాలోని చేనేత సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్ ఈ అవగాహన కార్యక్ర మానికి హాజరు కావాలని కోరారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో .. విద్యార్థి అఖిల్‌కు బంగారు పతకం



నవ తెలంగాణ - నారాయణపేట

ఈ నెల11న హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి హై స్కూల్‌లో 4వ తరగతి చదువున్న విద్యార్థి ఎం. అఖిల్ బంగారు పతకం సాధించాడు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రాయింగ్ పోటీల్లో ఎం.అఖిల్ మొదటి స్థానంలో నిలిచాడు. దీంతో పళ్ళ వీధికి చెందిన విద్యార్థి అఖిల్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ బంగారు పతకంతో పాటు మెమెంటోను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి, చదువుల్లో, ఆటల్లో పాఠశాలకు నారాయణపేట జిల్లాకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా షటోఖాన్ మాస్టర్ కేశవ్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ అశోక్ మాస్టర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 544మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్య అధికారులు తెలి పారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల ప్రాముఖ్యత, వ్యక్తిగత పరి శుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి, పర్యవేక్షకులు నర్సింహులు, ఆరోగ్య కార్యకర్త గోవిందమ్మ, ,ఆశా కార్యకర్తలు పుష్ప ,రేణుక, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు, ఉపాధ్యాయ బృందం తదితులు పాల్గొన్నారు .

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్

నవ తెలంగాణ - ఊట్కూర్

రాబోయే భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ చింత రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలపటం జరిగిందని పేర్కొన్నారు. దీంతో కూలిపోయే స్థితిలో ఇల్లు ఉంటే గ్రామ సచివాలయం లేదా స్కూల్లో ఉండాలని వాగులు, కల్వర్టులు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.